# జయింట్ వీల్

- పురాణం సుబ్రహ్మణ్యశర్మ

'**అ**మ్మా తలకి నూనె రాయవే' అన్నాడు సూర్యం. అద్దం ముందు నిలబడి చెంపలకు పవుడరు రాసుకుంటున్న సుబ్బులు కిసుక్కున నవ్వింది.

'ఎందుకే అలా నవ్వుతావు' అని కోడల్ని చిన్నగా కసిరి చేతిలో నూనె వంచుకొని కొడుకు తలకు రాసి 'చాల్లే షోకులు' అని కోడలు పిల్లవైపు కొరకొరా చూసింది.

సుబ్బులికి వినపడకుండా 'అమ్మా పది రూపాయలివ్వే' అన్నాడు సూర్యం. తల్లి పది రూపాయల నోటు తెచ్చి - 'జాగర్త అవీ యివీ తిని వాళ్ళు పాడుచేసుకోకండి' అని కొడుక్కి బుద్దులు చెప్పి 'దాని చేయి గట్టిగా పుచ్చుకోరోయ్. జనంలో తప్పిపోగల్దు' అని సూర్యాన్ని హెచ్చరించింది.



సుబ్బులూ సూర్యం వీధిలోకొచ్చి నిలబడ్డారు. 'అమ్మతో చెప్పు వెళ్ళొస్తామ'ని సూర్యం సుబ్బులు చేతిని గిల్లాడు. సుబ్బులు మూతి మూడు వంకరలు తిప్పి, ఏమనుకుందో లోపలకు చెంగున పరిగెత్తింది.

మావగారు ఆయన ఫ్రెండ్స్‌తో జోరుగా పేకాడుతూ ముద్దుల కోడల్ని చూసి 'ఏవమ్మా ఇలా వచ్చావ్' అని సీట్లోంచి లేవబోయారు.

'ఎగ్జిబిషన్‌కి వెళ్ళొస్తానండీ మామయ్యా' అని తలొంచుకొని యింత మంచి పిల్లను తెచ్చుకుందుకు ఏ మావగారైనా సంతోషించేలా చెప్పింది.

సుబ్బారావు గారికి ఆ పిల్ల వినయానికి ఎంతో ముచ్చటేసి 'వుండమ్మా' అని జేబులో నుంచి రెండు యాభై రూపాయల నోట్లు తీసి నీకేం కావాలో కొనుక్కో తల్లీ అని సంతృప్తిగా ఆటలోకి జారబడ్డారు.

గుమ్మంలో అత్తగారు 'ఎక్కడికెళ్ళావే అమ్మడూ' అంటూ చిరగ్గా అడగ్గా 'మావయ్యగారితో చెప్పొచ్చా'నని సుబ్బులు అనేసరికి - ఆవిడ చిరాకు ద్విగుణీకృతమై 'మగాళ్ళు పేకాడుకుంటుంటే అలా వెళ్ళడమే- నాతో చెప్తే సరిపోను' అని మొగం ముడుచుకుంది.

ఇద్దరూ వీధిలో కొచ్చారు. సూర్యాన్ని సుబ్బుల్నీ చూడ్డానికి సూర్యుడు కొండెక్కుతున్నాడు. వీధిలో రిక్షాలు, స్కూటర్లు బళ్లు ఎదురొచ్చినప్పుడల్లా సుబ్బులు సూర్యాన్ని అంటుకుపోతోంది.

'అలా మీద మీద పడ్తావెందుకు' అన్నాడు సూర్యం. సుబ్బులు అతని మొహం కేసి తేరిపార చూసి మొల్లోంచి రుమాలు తీసి 'అలా నించోండి ఒక్క నిముషం' అంటూ రోడ్డుమీద నిలబెట్టి నుదురంతా తుడిచింది. సూర్యం 'వద్దు వద్దంటూ' చెయ్యి పట్టుకున్నాడు. అలా కొంతసేపు నడిచేసరికి సుబ్బులు ముఖమంతా మంచి ముత్యాల్లా చెమట పోసేసింది. సూర్యుడు చుర చుర మనిపిస్తున్నాడు.

'రిక్షా ఎక్కుదామండి' అంది సుబ్బులు.

'ఎందుకు దండగ! నాలుగడుగులు నడిస్తే ఎగ్జిబిషన్. నడవలేవా!' అన్నట్టు అసహనంగా చూశాడు.

'నడవలేకపోతే ఎత్తుకుందురు గాన్లెండి' అని కోపం వచ్చి నాలుగడుగులు ముందుకు వేసింది. సుబ్బులు కోపంగా నడుస్తూంటే, ఆగాగమని అరుస్తూ సూర్యం సడన్‌గా తనే ఆగిపోయాడు. సన్నని నడుం, చిన్న జాకెట్టు ఆపైనా వెనక నుంచి విస్సురుగా గాలిలేచి తన్ను వెక్కిరిస్తున్న వలపుల జండాలా ఎగుర్తున్న పైట, లయబద్ధకంగా వూగుతూ చెంపలను ముద్దాడుతున్న రింగులూ, ఆపైన పిరుదులపై ఆడుకుంటూ ఇటూ అటూ ఎగుర్తూ బుసలు కొడుతున్న త్రాచులా వాల్జడ, సిగలో జారిన మల్లెదండ బొమ్మల కొలువులోంచి పారిపోయివచ్చిన భామలా, బంగారు బొమ్మలా కనపడింది చిరంజీవి సౌభాగ్యవతి. సూర్యం ఇంకెవరన్నా ఈ అందాల భరిణను చూస్తున్నారేమోనని మెడ వెనక్కు తిప్పాడు. అరుగుమీద తీరిగ్గా కూర్చున్న ఒకరిద్దరిల్లాళ్ళు నవ్వుకుంటూ ఈ అబ్బాయి అమ్మాయిల కోపతాపాల్ని ముచ్చటగా చూస్తున్నారు. ఈసారి సూర్యం రెండంగలు ముందుకేసినాడు. సుబ్బులు చిటికెన వేలందుకుని 'రిక్షా ఎక్కుదామా' అని మాట కలిపాడు. రిక్షా ప్రత్యక్షమైంది. సుబ్బుల్ని వేలు విడిచి 'ఎంత'న్నాడు ఎగ్జిబిషన్‌కి.

'ఎంతేటండి తమ సరదాకి అంతేటండి' అన్నాడు వాడు నర్మగర్భంగా.

'సరిగ్గా చెప్పు- ఆనక దెబ్బలాడక'

'సరిగ్గా చెప్పడానికేటుందండి తవరి సరదా మా అదురుష్టం ఎక్కండమ్మాయిగారూ' అని టాపు తీసేశాడు. ఈ జంటని వూరేగిస్తే అక్కడికది తనకు పండుగైనట్టు.

'టాపు తీసెయ్యకు టాపు తీసెయ్యకు' అని టాప్‌లేస్‌గా తిరగడం యిష్టం లేనట్టు మొగంపెట్టి 'నువ్వెక్కడకు బేరం కుదర్నీ' అన్నాడు ట్రాఫిక్ కానిస్టేబుల్‌లా చెయ్యి అడ్డం పెట్టి కుచ్చెళ్లు సర్దుకుంటూ కాలు కదపబోతున్న సుబ్బుల్ని వారిస్తూ.

'అమ్మాయిగార్ని నడిపించి సంపేస్తారేటి బాబు కందిపోద్ది. బంగారం లాటి తల్లి' అన్నాడు మళ్ళా రిక్షావాడు.

'అర్ధ రూపాయిస్తాం. నీకిష్టమేనా' అన్నాడు సూర్యం.

'అబ్బాయిగారు కట్నం వెంతుచ్చుకున్నారేటండీ' అన్నాడు రిక్షావాలా. సుబ్బులు నవ్వుల నదిలో పువ్వుల నావలా నవ్వింది చెంగు అడ్డం పెట్టుకుని.

## జంట స్వరాలు



ఉత్తరాదిన ''శంకర్ జైకిషన్''లతో సంగీత దర్శకుల జంట ప్రారంభమైతే, దక్షిణాదిన విశ్వనాథం, రామ్మూర్తి గార్లతోనే జంటగా పనిచేయడం ఆరంభమైంది. వీరు కొంతకాలం శ్రీ సుబ్బరామన్ వద్ద పనిచేశారు. తర్వాత ఎన్నో చిత్రాలకు వీరు సంగీత దర్శకత్వం వహించి ఖ్యాతి గడించారు. సుబ్బరామన్ గారి వద్ద వుండగా దేవదాసులో ''జగమే మాయ'' పాట వీరే ట్యూన్ చేశారట.

వాద్య ప్రయోగాలలో వీరికి వీరే సాటి అనిపించుకున్నారు. ప్రకృతిలోని ధ్వనిని, ప్రతిధ్వనిని కూడా అందంగా వీరు తమ బాణీలలో పొదిగేవారు. ఒకరోజు సుప్రసిద్ధ తమిళ కవి శ్రీ వాలి గీతానికి వరస కుదర్చడానికి కూర్చున్నారు. పాటకి అందమైన బాణీ కోసం సతమతమవుతున్నారు. ఏదీ కుదరడం లేదు. ఇంతలో పక్కింటి గోడ మీంచి తొంగి చూస్తున్న ఉడుత ఒకటి వారు రిహార్సలు చేస్తున్న పై అంతస్థు పిట్టగోడ మీదకు గెంతి గంతులేస్తూ లయబద్ధంగా కిచకిచలాడసాగింది. ఆ కిచకిచలు సంగీత దర్శకుల దృష్టిని ఆకర్షించాయి. ఆ చతురశ్ర గతిలో సాగుతూండడం గమనించి పాటకి కూడా అదే బావుంటుందన్న ఆలోచన వచ్చింది. ఆ గీతాన్ని మరి ఏ ఇతర తాళాలతో ట్యూన్ చేసినా నచ్చలేదు. చివరకు ఉడుత చూపిన బాణీనే ఖాయం చేశారు. ఆ పాట గొప్ప హిట్ అయింది.

'పోకిరీ రాస్కెల్! నువ్వెళ్ళు - అసలు నీ రిక్షా ఎక్కను' అని కోపంగా సూర్యం చకచకా యమానుడై నడిచాడు. సుబ్బులు పెదవి విరిచి తలొంచుకుని పాదయాత్ర చేసింది.

అలా నడిచి క్రాసురోడ్డు దాటి పోగా ఎగ్జిబిషన్ ఎదురొచ్చింది వెల్‌కం బోర్డు తగిలించుకుని. టికెట్లు తెస్తా నువ్విక్కడుండు అని సుబ్బుల్ని సైకిల్ స్టాండ్ దగ్గర నిలబెట్టి 'జాగ్రత్త' అని కళ్ళతో హెచ్చరించి క్యూలోకి దూరి పోయాడు. క్యూ చాలా పొడుగ్గా వుంది. కొంచెం సేపు క్యూలో నిలబడినాక సైకిల్‌స్టాండుకేసి చూస్తే అక్కడ సుబ్బులు తను నిలబడమన్న చోట తను గీసిన గీత దాటి ఎక్కడికెళ్ళిందో కనపడలేదు. సూర్యం వెంటనే క్యూ వదిలి లేచి బయటకొచ్చి సైకిల్‌స్టాండ్ దగ్గర సైకిల్ పోయిన వాళ్ళా బిక్కమొగం పెట్టి వెదకడం ప్రారంభించాడు.

'ఇవిగోనండోయ్ టిక్కెట్లు' అంటూ రెండు చేతుల్లోనూ రెండు టిక్కెట్లు ఎత్తి చూపిస్తూ చిన్న పిల్లలా స్కూల్ గరల్‌లా నవ్వుతూ పరిగెత్తుకుంటూ వచ్చింది సుబ్బులు.

ఎక్కడికెళ్లావ్! అసలు నిన్నెవరు తెమ్మన్నారు టికెట్లు అని చిరాగ్గా మొగం పెట్టి అసలు నిన్నిక్కడ్నుంచి కదలవద్దన్నానా! ఎందుకెళ్ళావ్! అంటూ రొక్కించాడు.

'పదండి, పదండి లోపలికెళ్దాం. ఆడవాళ్ల క్యూలోంచి ఆరు టికెట్లు తెచ్చాను' అంది విజయ గర్వంగా.

'ఆరు టిక్కెట్లెందుకు'

'ఆ స్టూడెంట్లు వచ్చి లేడీస్ క్యూలో మాకు నాలుగు తెచ్చి పెట్టండి. మీకయితే తొందరగా యిస్తారని నన్ను బతిమాలారు పాపం'

సూర్యానికి తల తిరిగి పోయింది.

'అస్సలా స్టూడెంట్ కుర్రాళ్లతో ఎందుకు మాట్లాడవ్' అని పళ్లు పిండుకొన్నాడు.

'పాపం వాళ్లు చెబితే గదండి లేడీస్ క్యూలో ఈజీగా దొరుకుతాయని తెలిసింది. వెళ్ళి తెచ్చాను. మనకి కూడా వచ్చాయిగా టిక్కట్లు ఎందుకల్లా పేకాటలో జోకరు పారేసుకున్నట్లు కంగారుపడుతున్నారు'

'నీకు పేకాటవచ్చా'

'మా ఫ్రండ్స్‌తో డబ్బెట్టి రమ్మీ ఆడేదాన్ని'

సూర్యం కళ్ళు తేలేశాడు. పదండని లోపలకు నడిచింది. లోపలకు అడుగు పెట్టగానే రకరకాల మనుష్యులు, ఎన్నెన్నో జంటలు పిల్లలు ఆనందోత్సాహాలతో తిరుగుతున్నారు. దుకాణాలన్నీ అలంకరించుకున్న అందాల భామల్లా ఆహ్వానిస్తున్నాయి. అంతమంది జనాన్ని చూడగానే సుబ్బులు 'అహోయ్ హోయ్ హోయ్' అనుకుంది. సూర్యం 'అయ్య బాబోయ్' అన్నాడు. ఎదురొచ్చే ప్రేక్షకులు సుబ్బుల్ని ఆమె చిరునవ్వుని అందంగా చక్కగా కట్టుకున్న చీరని, ఆమె వర్చసుకి ముగ్ధులై 'సోనైస్- సోయంగ్- సో లవులీ' అన్నట్టు చూస్తున్నారు.

సుబ్బులు సూర్యం ఎలా వున్నాడో గమనించకుండా వంటింటి సామాన్లు, రొట్టెల మిషను, చెంచాలు, గరిటలు, ఉల్లిపాయలు, నిమ్మకాయలు తరిగే మిషను - ఇవన్నీ చూపిస్తున్న వాడితో హస్కువేసి డిమానిస్ట్రేషన్ చేయించి 'భలే- భలే' అని చప్పట్లు కొడుతూ ఆనందిస్తోంది. 'అదెంత- ఇదెంత' అని ఓ చిన్న చిన్న వస్తువులు నాల్గైదు బేరమాడి 'ఇవి కొందామండి' అంది.

'అవెందుక'న్నాడు సూర్యం.

'అత్తయ్యకు కొనిపెడదామండీ' అంది గోముగా

'మళ్లీ వచ్చేపుడు కొందాంలే' అని చేయి పుచ్చుకు యివతలకు లాగాడు బరబరా.


లాగాడు గాని ఈసారి హైదరాబాద్ ఫాబ్రిక్ స్టాల్లోకి దూరి ఆడ జనాభాలో కలిసిపోయింది. ఓ పది నిమిషాలు సూర్యం అన్ని చీరల్లో తన చీర ఏదో గుర్తుపట్టలేక యమ యాతనపడ్డాడు. సుబ్బులు కట్టుకున్న పెద్ద పెద్ద బాతిక్ డిజైన్ చీర కట్టుకున్న మరో అమ్మాయిని పలకరించబోయి 'స్టుపిడ్' అన్న చివాట్లు కాశాడు. ఈ మధ్యలో ఓ రక్షక భటుడు వచ్చి లాఠీతో ఆడవాళ్ళ మీదకు రాసుకుంటూ పురకబోతున్న మగవారిని ఎడంచేసి నించోపెట్టాడు. ఇంతలో సుబ్బులు లోపల కట్టుకునే రంగు రంగుల డిజైన్ కచ్ వర్కు వున్న లంగాలు రెండు పట్టుకొచ్చి 'ఇవి తీసుకుందావండీ- నా కివంటే చాలా ఇష్టం' అని వాటిని వదల్లేనంత విపరీతమైన మోహంతో గారాలుకుడుస్తూ అడిగింది.

'ఏంటివి' అన్నాడు.

'యాభై యాభై' అంది కళ్ళల్లో మురిపాల్ను మెరిపిస్తూ

'ఎందుకు దండగ! నేను హైదరాబాద్ నుంచి తెస్తానుగా. అక్కడివి చాలా

## బారిస్టర్ ప్రకాశం



అది 1915 ప్రాంతం. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం గారు మద్రాసులో న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్న రోజులు, ఒకరోజు వాదించవలసిన కేసుకు సంబంధించిన లా పుస్తకాలను బంట్రోతు చేత మోయించుకుని ప్రకాశం గారు కోర్టుకు వచ్చారు. కోర్టు మెట్ల మీద ఎదురైన ఒక బ్రిటీష్ లాయరు ''ఏం ప్రకాశం నువ్వు కూడా లా పుస్తకాలు తీసికెళుతున్నావు- నువ్వు బార్-ఎట్-లా అని ఇన్నాళ్ళుగా నేను అనుకుంటున్నానే'' అని ఎత్తి పొడుపుగా అన్నాడు. అందుకు శ్రీ ప్రకాశం ''అవి నా కోసం కాదు జడ్జిగారి కోసం'' అని క్లుప్తసరిగా చెప్పి వెళ్ళిపోయారు! జడ్జీలలో ఎక్కువ మంది ఆంగ్లేయులే వుండేవారు! ఆ మాటకు దెబ్బతిని, గబగబా మెట్లు దిగి వెళ్ళిపోయాడు బ్రిటీష్ లాయరు.

మరో సందర్భంలో ఐలింగ్, సిలిస్ అనే ఇద్దరు న్యాయమూర్తుల ముందు ఆంధ్రకేసరి ఒక క్రిమినల్ కేసు వాదించవలసి వచ్చింది. వారు ప్రకాశం గారి వాదాన్ని వినకపోగా ఎగతాళిగా మాట్లాడడం ప్రారంభించారు. తన వాదన కొనసాగించడం కష్టమైపోతుండడంతో సహనం కోల్పోయిన టంగుటూరి- ''మిలార్డ్! క్రిమినల్ లా లో మీ పరిజ్ఞానం ఏపాటిదో గ్రహించాను. ఇక మీ ముందు వాదించడం వల్ల ప్రయోజనం లేదు'' అంటూ దస్త్రం కట్టగట్టి బయటకు వెళ్ళబోయారు. న్యాయమూర్తుల ముందు అంత ధైర్యంగా మాట్లాడగలిగిన న్యాయవాదిని చూసి వారిద్దరూ ఆశ్చర్యపడ్డారు. తర్వాత వారు పశ్చాత్తాపాన్ని వెలిబుచ్చారు.

చవక. లోపలిచ్చేయ్' అని నిర్మొహమాటంగా చెప్పాడు.

సుబ్బులు చాలా చిన్నబుచ్చుకుని కాళ్లు నేలకేసి బాదుతూ 'నాకిది చాలా బావుంటుందండి- దీనికి మేచ్ అయే చీర నాకుంది' అని మళ్ళీ అడిగింది.

'ఇక్కడ చాలా మోసం అంటుంటే' అని మళ్లీ బలవంతంగా సుబ్బుల్ని స్టాల్లోంచి బయటకు లాక్కొచ్చాడు.

సుబ్బులి దృష్టి తప్పించడానికి సూర్యం ఫ్రీగా ఫామిలీ ప్లానింగ్ సినిమా డాక్యుమెంటరీ చూపిస్తున్న చోటుకి తీసుకెళ్ళాడు. కాస్సేపు నిల్చొని 'చీ నా కసయ్యం' అంటూ సూర్యాన్ని బయటకు లాక్కొచ్చింది. అక్కడ్నుంచి ప్రభుత్వ సమాచారశాఖ, ఆర్టీసి స్టాల్సుకి లోపలికి బయటకు అవి బోర్డులు తగిలించి, కానీ కర్చు లేని స్టాల్సన్నింటినీ వూపిరాడనివ్వకుండా తిప్పాడు.

అలా కాళ్లరిగేలా కానీ కర్చులేని వన్నీ చూశాక, ట్రాక్టర్లు, పంపులు, గొట్టాలు, సీమ పందుల్ని పెంచే స్టాల్సుకి తీసికెళ్ళాడు. ఆ దారిలో పూసలు


ప్రగతిపథంలో జనతా సూపర్ బజార్ ఫోన్: 21273

**ది నిడదవోలు కన్సూమర్సు కో-ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు లిమిటెడ్ నెం. W.R. 92**

**నిడదవోలు పశ్చిమగోదావరి జిల్లా**

అధ్యక్షులు:
**శ్రీ ముళ్ళపూడి బలరామమూర్తి** ఫోన్: 22198
ఉపాధ్యక్షులు:
**శ్రీ కిలపర్తి ఉమామహేశ్వరరావు**
పాలకవర్గ సభ్యులు:
**శ్రీ మహమ్మద్ అలీజిన్నా**
**శ్రీ ఇందుకూరి రామకృష్ణంరాజు**
**శ్రీ తిరంశెట్టి గణేశ్వరరావు**
**శ్రీ పెన్మెత్స కృష్ణంరాజు**
**శ్రీ కేదారిశెట్టి వెంకటేశ్వరరావు**
**శ్రీ కారింకి మహాలక్ష్మణరావు**
**శ్రీ కంది గురుమూర్తి**
**శ్రీ ఇమ్మణ్ణి వెంకటఅప్పారావు**
**శ్రీ ముళ్ళపూడి రామారావు**
**శ్రీ మద్దుకూరి రామకృష్ణ**

| | | |
|---|---|---|
| సంఘం స్థాపించిన తేదీ | :- | 31-3-1975 |
| సంఘం పని ప్రారంభించిన తేదీ | :- | 29-5-1975 |
| సంఘం పరిధిలోని ప్రాంతములు | :- | నిడదవోలు పురపాలక సంఘం మరియు 10 కిలోమీటర్లు చుట్టుప్రక్కల గ్రామాలు |
| సంఘ సభ్యుల సంఖ్య (30-9-2000) | :- | 5674 |
| సంఘ సభ్యుల వాటాధనము | :- | రూ. 56,740-00 |

1) ఈ సంస్థ ద్వారా నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు లభించును.
2) పాఠశాల విద్యార్థులకు అవసరమగు పాఠ్య పుస్తకములు, నోటు పుస్తకములు సరఫరా చేయబడును.
3) ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహములకు, రెసిడెన్షియల్ కాలేజీలకు, పురపాలక సంఘములకు అవసరమగు ఆహార పదార్థములు, శానిటరీ, స్టేషనరీ సరఫరా చేయబడును.
4) నిడదవోలు మండలంలోని నిడదవోలు పట్టణమునందు 10 వార్డులు, 6 గ్రామాలలో రేషన్ షాపులు కలిగి వినియోగదారులకు ఎంతో అందుబాటులో వుంది.
5) సంస్థ కార్యాలయ ఆవరణ యందు బట్టలు కౌంటరు ద్వారా వినియోగదారులకు అవసరమైన బట్టలు సరసమైన ధరలకు లభించును.

**ముళ్ళపూడి బలరామమూర్తి**
అధ్యక్షులు

**పాతపాటి సత్యనారాయణరాజు**
మేనేజింగ్ డైరెక్టర్

గాజులమ్మే స్టాలు కనపడింది. సూర్యాన్ని తప్పించుకుని ఆ స్టాల్లోకి దూరింది సుబ్బులు వెనకాలే రక్షక భటుళ్ళా సూర్యానికి వెళ్లక తప్పలేదు. పూసలు గొలుసులు, రింగులు, తాళం చెవులు గొలుసులు చూసినవన్నీ కొనమని మంకుపట్టు పట్టింది.

'నీకు తెలీదు సుబ్బులూ. ఇవన్నీ మోసం. నిన్ను హైదరాబాద్ తీసుకెళ్తాగా. అక్కడన్నీ చవక. ఇక్కడన్నీ ప్రియం' అని అదే పాట పాడసాగాడు.

సుబ్బులికి ఏడుపొచ్చేస్తోంది దీనంగా మొహం పెట్టినా అన్నిటికి హైదరాబాద్ అనే భర్తని చూసి.

పీచు మిఠాయి స్టాలొచ్చింది.

'పీచుమిఠాయి తిందామండీ ఎంచక్కా మీకోటీ నాకోటీ కొనండి' అంది సుబ్బులు.

'ఛీఛీ ఇంట్లో అమ్మగారెలు చేస్తే- అవి తినక ఇది తిందాం అంటావేంటి చిన్న పిల్లల్లా పీచుమిఠాయి తింటే

## కవికోకిల కిలకిలలు



కవి కోకిల దువ్వూరి రామిరెడ్డి గారి జీవితాన్ని పరిశీలిస్తే, ఆయనకు గురువులని, శిష్యులని, మిత్రులని, శత్రువులని ఎవరూ వున్నట్టు తోచరు. సమకాలిక కవులను ప్రభావితం చేసిన రచనోద్యమాలకు దువ్వూరి దూరంగా వుండకపోయినా, ఆనాటి కవులతో ఆయనకు గాఢ స్నేహం వున్నట్టు కనపడదు. కవితా రీతిలో వారందరితో కలసినా వ్యక్తిగత జీవితంలో ఒంటరిగా మిగిలిపోయారేమో ననిపిస్తుంది.

1927లో విశ్వనాథ సత్యనారాయణగారు 'జయంతి' పత్రికను ప్రారంభించారు. సాహిత్య పత్రికగా వెలువడనున్న 'జయంతి' ప్రారంభ సంచికకు ఏదైనా రచన పంపమని నలుగురితో పాటు రామిరెడ్డి గారికి కూడా లేఖ రాశారు. అయితే ఆ లేఖలో ప్రత్యేకత వుంది. ఆ పద విన్యాసం చూస్తే విశ్వనాథ గారి నేర్పు ఎంతటిదో స్పష్టమవుతుంది. ఆ లేఖలోని ఒక వాక్యం యిలా నడిచింది.

''మొదటి నుంచి మీరు మాలో ఒకరుగానే భావిస్తున్నామని యివ్వాళ పనికొద్ది చెబుతున్నామని మీరనుకోటానికి మీ యెడ మా పూర్వ స్నేహ మెడమీయదు.'' ఎంతో జాగ్రత్తగా చదివితే గాని బోధపడని వాక్యం.

మరి రెండేళ్ళకు సాహితీ సమితి సభాపతి శివ శంకర శాస్త్రి గారితో దువ్వూరి గారికి పరిచయమూ, కొంత చనువూ కూడా ఏర్పడింది. అప్పటికే కవికోకిల 'పానశాల' ప్రచురితమైంది. తర్వాత జాతీయ గురించి 'భారతిలో' రాసిన పద్యాలను ప్రస్తావిస్తూ సాహితీ సభాపతి 'రామిరెడ్డి పానశాలలో నుంచి పాలిటిక్సులో పడ్డాడు'' అని చమత్కరించాడు.


# శ్రీ భద్రకాళీ దేవస్థానము - వరంగల్



శ్రీ భద్రకాళీ మాత

**దసరా, దీపావళి శుభాకాంక్షలతో**

శ్రీ భద్రకాళీ అమ్మవారి సన్నిధిలో అమ్మవారికి నిత్యాహ్నికం అనగా రోజువారి జరుగు అభిషేకం, అర్చనాదులు, పారాయణ హవనములు, భోగములు, ప్రసాదము నిమిత్తమై 365మంది భక్తులను శాశ్వత సభ్యులుగా చేర్చి ఒక్కొక్కరినుండి రూ.1,116/- మరియు రూ.316/-(శివాలయం) రూ.251/- (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి) చొప్పున స్వీకరించి అట్టి డబ్బును బ్యాంకులో శాశ్వత డిపాజిట్ చేసి దానిపై వచ్చు వడ్డీతో శాశ్వత సభ్యుని పేర అర్చనా, నివేదన జరిపించి ఒక్కొకక్క శాశ్వత సభ్యుని పూజదినముగా భావించి వారివారి గోత్ర నామాలతో అర్చనలు జరిపించి శాశ్వత సభ్యునకు ప్రసాదములు ప్రత్యక్షముగా గాని లేక పోస్టుద్వారా గాని మహా ప్రసాదము పంపుటకు ఏర్పాటు చేయనైనది.



ఆర్చిగేటు

అట్లే రూ.151/-చెల్లించినవారి పేర శ్రీ భద్రకాళీ భద్రేశ్వర స్వామివారికి రుద్రాభిషేకము జరిపించి ప్రసాదము పంపబడుచున్నవి. కావున భక్తులు వెంటనే శాశ్వత సభ్యులుగా చేరి శ్రీ భద్రకాళీ అమ్మవారికి జరుగు పూజాధికములతో ప్రత్యక్ష సంబంధము కలిగివుండు మహాభాగ్యము పొంది పరదేవతానుగ్రహమునకు పాత్రులు కాగోరుచున్నాము.

ఇట్టి పూజా విధానమునందు సభ్యులు కాగోరువారు నేరుగా దేవస్థాన కార్యాలయమునకు వచ్చిగాని, యం.ఒ/డి.డి ద్వారా గాని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ భద్రకాళీ దేవస్థానము, వరంగల్ వారిపేర పంపి రసీదు పొందగలరు. ఇప్పటివరకు శాశ్వత సభ్యుల స్కీములో 600మంది సభ్యులు చేరినారు కావున భక్తులుగా చేరినవారికి కేటాయించబడిన పూజాదినము, తేది తెలుపు పత్రములు వారివారి చిరునామాకు పంపించబడును.

**భక్తులు మాతృమూర్తిని సేవించి తరించెదరు గాక.**

ఫోన్: 08712-65045

**బి.ఎస్. గణేశరావు**
వ్యవస్థాపక ధర్మకర్త

**పింగళి వీరభద్రరావు** B.Com., LL.B.,
కార్యనిర్వహణాధికారి.

## HOUSE NOT FULL

### (ర)సాలూరి చెణుకు

సుప్రసిద్ధ సంగీత దర్శకులు శ్రీ సాలూరి రాజేశ్వరరావుగారి మాటలు కూడా వారి పాటలలాగే యమునా తటిలా పిల్లగాలిలా గిలిగింతలు పెడతాయి. ఒకసారి ప్రముఖ దర్శకులు శ్రీ ప్రత్యగాత్మ, రాజేశ్వరరావు గారితో ''మీరు నేపథ్య సంగీతానికి ఇన్ని వాయిద్యాలు, ఇంతమంది ఆర్టిస్టులను పెట్టి హడావుడి చేస్తారు. బోలెడు ఖర్చు. బెంగాలీ వాళ్ళు చూడండి- ఒక సితార, సారంగి, ఫ్లూటుతో మొత్తం పిక్చరంతా లాగించేస్తారు. పైగా అది చాలా బాగుంటుంది కూడాను'' అన్నారట. దానికి సాలూరి, ''నిజమే. ఆ మ్యూజిక్ బాగుంటుంది. కాని ఆ సినిమాలు మద్రాసులో ఆదివారాలు, మార్నింగ్ షోలు మాత్రమే ఆడుతున్నాయి. నన్ను కూడా అలాగే కంపోజ్ చెయ్యమంటే చేస్తాను సార్, కాని ఆదివారాలు...''

అందుకు ప్రత్యగాత్మ గారు ఖంగారు పడి ''వద్దులెండి, మాట వరసకి అన్నాను'' అని మళ్ళీ ఎప్పుడూ ఆ ప్రసక్తి తేలేదు.

నవ్వరూ' అని ఎవరో సుబ్బుల్ని చూసి నవ్వడానికి అక్కడ రెడీగా వున్నట్టు అన్నాడు.

మళ్లీ కోపం వచ్చి సుబ్బులు విసవిసా సత్యభామలా నడిచింది.

'అబ్బ ఎంత వయ్యారంగా వుందో' అనుకుని సూర్యం ఎవరైనా తన పెళ్ళాన్ని వెనక నుంచి కనిపెట్టి ఆనందిస్తున్నారేమోనని కించిదనుమానంగా చూశాడు.

ఎవరి గొడవ వారిది.

మిరప కాయల బజ్జీల దుకాణం దగ్గర నిలబడి వేలితో చూపించి 'అవి తిందామా' అంది నాజూగ్గా.

'వెధవ నూనె. ఎప్పటి నూనో- అవొద్దు. జబ్బుచేస్తాయ్' అన్నాడు సూర్యం.

ఇక లాభం లేదని, తన దగ్గరున్న యాభై రూపాయల నోట్లు పైకి తీద్దామని అనుకుంది సుబ్బులు. ఏ సరదాలేని ఏ ముచ్చటా తీర్చని ఈ మొద్దు ముఖం ఆ నోట్లు కాస్తా లాక్కున్నా లాక్కోవచ్చని ఆగింది.

సూర్యానికి కూడా తిరిగి తిరిగి కాళ్లు పీకుతున్నాయి. ఓ చోట గ్రౌండ్‌లో చతికిలబడ్డాడు రుమాలు పర్చుకుని. పిల్లలు బెలూన్లు ఎగరేస్తూ సబ్బు బుడగల్ని వూదుతూ, ఈలలు వేస్తూ అల్లరి చేస్తుంటే ఏదో కాగితం ఎగురుతూ వస్తుంటే కళ్ళు చికిలించి దానికేసే చూస్తూ వుంది సుబ్బులు తదేకంగా.

''కూర్చో- కాళ్లు నొప్పులెట్టవూ'' అన్నాడు సూర్యం నిలబడి పోజులు కొడుతుందేమోననే శంకతో. ఆ కాగితాన్ని వంగి అందుకుని తాపీగా రుమాలు చేతికి చుట్టుకుంటూ ''దాహమండీ'' అంది.

''ఇప్పుడెల్లాగ ఇక్కడ మంచినీళ్ళు లేవే'' అన్నాడు తాపీగా. పోనీ ఆరంజో, గోల్డుస్పాటో తెస్తాడనుకున్న ఆశ నిరాశయింది. ఎక్కడి కంటే చెప్ప కుండా లేచి, అటు పక్క సున్న కేంటీన్లో కెళ్ళి అక్కడి గ్లాసందుకుని తాగి మరో గ్లాసు తెచ్చి 'తాగండి' అంది సూర్యాన్ని. సూర్యం సుబ్బులి చొరవకి ఆశ్చర్య పోయారు గాని, యింత పుష్ వున్న అమ్మాయిని చాలా జాగ్రత్తగా కనిపెట్టాల్సిం దేనని తనే తనలో వార్నింగిచ్చుకుని గ్లాసులు లోపలిచ్చేసి- ''అవును సుబ్బులూ కేంటీన్ వాడు నువ్వు గ్లాసులు దర్జాగా తీసుకుని వస్తూంటే నిన్నేమి అనలేదా'' అని భయభయంగా అడిగాడు.

''ఏడిశాడు ముందు లోపలి కెళ్తూ వాడ్ని చూసి నవ్వానుగా'' అంది చాలా సింపులుగా.

మళ్ళీ తల పట్టుకున్నాడు సూర్యం. ఇప్పుడు సుబ్బులే స్వయంగా వెళ్ళి పీచు మిఠాయిలు రెండు కొనుక్కొచ్చింది. వద్దంటే రెండూ తనే తింటానని బెదిరించింది. బజ్జీల దుకాణానికెళ్ళి బజ్జీలు కొనుక్కొచ్చుకుంది. ముందు వద్దన్నా సుబ్బులు అన్నీ తనే తింటానని బెదిరించినందున 'ఏం పోయిందిలే మన డబ్బులు కావుగా' అని సమాధానపడి తింటున్నాడు. ఆ సరసనే సూర్యం గొణుగుతున్నా వినపడనట్లు రుమాళ్లు కొంది. పూసలు దండలు, రింగులు, అత్త వారి వంటింటి పరికరాలు కచ్‌వర్క్ చేసిన లంగా అన్నీ టపాటపా కొనే సింది. రెండు గ్లాసులు చెరకు రసం తాగారు. బూరలు, బుడగలు, ఈలలు చిల్లర వస్తువులు చాలా కొంది. అన్నీ కొన్నాక అవన్నీ ఒక ప్లాస్టిక్ తాళ్ళ సంచిలో వేసుకుని సంచీ పట్టుకుని 'రండి' అంది.

''ఎక్కడికి లాక్కెడుతున్నావన్నా''డు సూర్యం బెదురుతూ.

''జయింట్ వీలెక్కుదాం రండి సరదాగా'' అంది సుబ్బులు.

సూర్యం కంగుతిన్నాడు. నాకు భయం అని చెప్పడానికి సిగ్గుపడి ''ఎందుకూ దండగ - చిన్న పిల్లల్లా'' అన్నాడు. కాదు, జంటగా ఎక్కి హాయిగా తిరగాల్సిందేనని పట్టుపట్టింది సుబ్బులు. వెళ్ళి టిక్కెట్లు తెచ్చింది. రమ్మని చెయ్యి పట్టుకు లాగుతున్నా ''పోనీ నువ్వెక్కు... నేను చూస్తాగా'' అన్నాడు సూర్యం ''ఛీ'' అంది సుబ్బులు.

ఆ జనంలో ఓ పువ్వుల బుష్ షర్టు కుర్రాడ్ని ''హల్లో'' అంటూ కేకేసింది.

''హల్లో సుబ్బులూ నువ్వా'' అంటూ ఆ జులపాల హిప్పీ కుర్రాడు మీద మీద కొచ్చేస్తున్నాడు.

''ఎవడు వాడెవడువాడం''టూ లేచాడు సూర్యం.

''చెప్తానుండండి చెప్తానుండండి'' అని చేత్తో ఓ అభినయ ముద్ర పారేసి ఆ జులపాల కుర్రాడితో నవ్వుతూ ఏవేవో నథింగ్స్ మాట్లాడేసింది.

సూర్యం బుర్రలో జయింట్ వీల్ తిరుగుతోంది. నేరకపోయి దీన్తో... యిది సిసింద్రీ అని తెలీక ఎగ్జిబిషన్ కొచ్చానా భగవంతుడా అని తల పట్టు కున్నాడు సూర్యం.

జయింట్ వీల్ ఆగింది.

''రండి ఎక్కుదాం'' అంటూ చేయి పుచ్చుగులాక్కెళ్తోంది బలి పశువుని లాక్కెళ్ళినట్లు.

ఇద్దరూ కూర్చున్నారు. నయం ఆ జులపాల వాడు కూడా వచ్చి తమతో ఎక్కలేదు. జయింట్ వీలు పైకి లేచింది. ఒకటోసారి, రెండోసారి సూర్యానికి కడుపులో దేవేస్తోంది.


''సుబ్బులూ'' అంటూ అరిచాడు.

''నన్ను పట్టుకోండి'' అంది నిర్భయంగా దీపాలు వెలిగిపోతున్నాయ్. వీలు వేగంగా తిరుగుతోంది. జంటలు కేకలు పెడుతున్నారు. చేతులూపుతున్నారు.

''నాకు కళ్ళు తిరుగుతున్నాయ్. ఆప్మను. భయం వేస్తోంది.''

''ఫరవాలేదు'' అని గట్టిగా పట్టుకుంది. సుబ్బులు, సూర్యానికి వాడెవడో తెల్సుకోవాలని, డబ్బులు ఎక్కడివని అడగాలని చెడ్డ తహతహగా వుంది. కాని లోపల గాబరా- ఆగకుండా తిరుగుతూన్న జయింట్ వీల్ లోంచి దూకేద్దామనిపించింది.

## చెళ్ళపిళ్ళతనం




ప్రఖ్యాత కవి, పండితులు శతావధాని చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి గారు మంచి స్ఫూర్తి గల వక్త కూడా. ఒకసారి సుప్రసిద్ధ గాయనీమణి శ్రీమతి బెజవాడ రాజరత్నం సంగీత కచేరి జరిగిన సందర్భంలో, ఆమెను గురించి చెళ్ళపిళ్ళవారు ప్రశంసా వాక్యాలు చెప్పవలసి వచ్చింది. అప్పుడు శాస్త్రి గారు సభలో నిత్య ధీర గంభీరంగా వుండే ఒక పెద్ద మనిషిని చూపించుతూ- ''రాజరత్నం సంగీతానికి అచల శిరస్కులైన వారి తలే ఊగగా లేనిది తల తిప్పుడు వ్యాధిగల నా తల ఊగడంలో ఆశ్చర్యం ఏముంది'' అన్నారు.

మరోసారి 'ధనకోటి' అనే సంగీత విద్వాంసురాలిని సన్మానిస్తున్న సందర్భంలో చెళ్ళపిళ్ళవారు ప్రసంగిస్తూ ''ధనకోటి గొప్ప విదుషీమణి. నిజానికి ఆమె పేరునే తిరగేసి ఇచ్చినా చాలదు'' అన్నారు.

అంతే కళ్ళు తిరిగిపోయాయ్ సూర్యానికి. ఎప్పుడా చక్ర భ్రమణం ఆగిందో, ఎవరు తన్ని మోస్తూ నడిపించుకుంటూ బయటకు తీసుకొచ్చి సోడా తాగించి, ముఖం మీద నీళ్ళు చల్లి రిక్షాలో కూర్చో పెట్టారో సూర్యానికైతే తెలీదు.

సూర్యాన్ని చంటి పిల్లాడిని పొదివి పట్టుకున్నట్టు పట్టుకుంది. తల ఆమె భుజంపై వాల్చాడు. కాని, వెర్రిమొర్రి ఆలోచన్లు తలలో జయింట్ వీల్లా తిరుగుతున్నాయ్.

ఇంటికొచ్చాక మామగారు అత్తగారూ 'ఏవిటయిందని' కంగారుపడుతూ అడిగారు.

'జయింట్ వీల్ జయింట్ వీల్' అన్నాడు. సూర్యం గొణుగుతూ.

''కళ్ళు తిరిగాయండీ మీ అబ్బాయికి'' అంది సుబ్బులు అత్తగారి వైపు చూడకుండా.

''పెళ్ళాంతో కాసేపు వీధిలో తిరిగొస్తే కళ్ళు తిరిగిపోతాయ్ వెధవకి'' అని మామగారు విసుక్కోడం, ''పెళ్ళాం ముందు వాడ్ని వెధవ బోడీ అని తిట్టకండి'' అంటూ ఆవిడ హెచ్చరించడం జాకెట్ మార్చుకుంటున్న సుబ్బులుకి


24 గంటల వైద్య సౌకర్యము Phone: Hos: 23101, Res: 23111, Code No. (08710)

**ప్రవీణా నర్సింగ్ హోమ్**

(ప్రసూతి, జనరల్ మరియు సర్జికల్)

స్వర్ణ కళామందిర్ రోడ్, జనగాం, జిల్లా వరంగల్



డా. శ్రీమతి ప్రవీణా రాణి
MBBS, DGO
(Regd. No.34770)
స్త్రీల వ్యాధుల నిపుణులు



డా. జె.వెంకటేశ్వర్లు, M.S. (Ortho)
(Regd. No.33793)
Asst. Professor of ortho paedics M.G.M. Hospital, Warangal.

ప్రవీణ నర్సింగ్ హోమ్ - జనగామలో ప్రతిరోజు సాయంత్రం 5 గం. నుండి 8 గం. వరకు డా॥ వెంకటేశ్వర్లు, M.S. (Ortho) గారు అందుబాటులో వుంటారు. ఎముకల, కీళ్ళ మరియు పోలియో వ్యాధుల నిపుణులు (ప్రతి శుక్రవారం సెలవు)

సన్ని మెడికల్ స్టోర్స్ - జనగామ



**దీపావళి శుభాకాంక్షలు**

నేడే దర్శించండి

రుచికరమైన హైదరాబాద్ బిర్యాని, చైనీస్ తందూరీ, మొదలగు నోరూరించే వంటకాలకై విచ్చేయండి.




M.S. ప్రకాశ్
మేనేజింగ్ పార్టనర్

tara VEG. NON-VEG. RESTAURANT

**తారా రెస్టారెంట్**

M.G.M. క్రాస్‌రోడ్, వరంగల్

Phone : 60940



## పాలి(టిక్సు

(ప్రముఖ జాతీయవాది 'ఆంధ్ర భీమా డిండిమ' బిరుదాంకితులు అయిన చెరుకువాడ నరసింహంగారి ప్రసంగాలు శ్రోతలను విపరీతంగా వినోదపరచేవి. ఎన్నికల తరుణంలో తమ పార్టీ అభ్యర్థుల తరపున విస్తృతంగా పర్యటించి ప్రసంగాలు చేస్తుండే వారు. ఒకసారి నరసింహంగారు పోటీ తీవ్రంగా వున్న ఒ నియోజకవర్గంలో వుపన్యసించవలసి వచ్చింది. ఆయన తన సహజ వ్యంగ్యం ధోరణిలో ప్రారంభించి ''...మా గురించి మేం చెప్పుకోవడం బాగుండదు, మా ప్రత్యర్థి గురించి నాకు తెలిసిన రెండు ముక్కలు చెబుతాను. తర్వాత ఓటు ఎవరికి వెయ్యాలో మీరే నిర్ణయించుకోండి. అవతలి క్యాండిటేటు చిన్నప్పుడు నాకు తెలుసు. అప్పుడు అతను చిన్న పిల్లవాడు. వీధి బడిలో రెండో తరగతో, మూడో తరగతో చదువుతున్నాడు.

ఒకరోజు వాళ్ళ అమ్మ అణా ఇచ్చి కర్వేపాకు తెమ్మంది. తీరా కొట్టుకు వెళ్ళాక శనగపప్పు కొనుక్కోవాలనిపించింది- ఆ పిల్లవాడికి. వెంటనే అమ్మ ఇచ్చిన అణాతో పప్పులు కొని తినేశాడు. ఇంటికి వెళ్ళి ఏం జవాబు చెప్పాలో అతనికి అర్థం కాలేదు. సరాసరి వెళ్ళి ప్రస్తుతం అతను వున్న పార్టీలో చేరిపోయాడు. అతనే ఇప్పుడు మాతో పోటీ చేస్తున్న అభ్యర్థి...'' అని కథ ముగించారు.

వినిపించి సన్నగా నవ్వుకుంది.

సూర్యం గదిలో పందిరి మంచం మీద శోషొచ్చిన శేషశాయిలా పడున్నాడు. సుబ్బులు అత్తగారికి రొట్లొత్తుకునే మిషను, నిమ్మకాయరసం పిండేది, స్టీలు పట్టకారు, చెంచాలు ప్రజంటు చేసింది.

'నాతల్లే నా తల్లే' అని ఆవిడ తల నిమిరి చెంపల మీద ముద్దు లెట్టేసుకుంది.

మీరన్నా పెట్టుకున్నారు ముద్దులు, మీ అబ్బాయికి జయింట్ వీల్ మీద ఆ పాటి కూడా తెలీదు. ఎలా పెంచావమ్మా అని లోపల సుబ్బులు విసుక్కోక పోలేదు.

మామగారికి నాప్‌కిన్స్ ప్రజెంట్ చేసింది.

చుట్టలు పెట్టుకునే పెట్టె యిచ్చింది.

ఆయన కూడా నా తల్లే అని చుట్ట నోట్లో పెట్టుకుని హాయిగా వెలిగించుకుని నోరారా పొగ పీల్చి 'వాడంతేనమ్మా కొంచెం జాగర్త' అని వెళ్ళిపోయాడు.

తెల్ల చీర కట్టుకుని, మల్లెచెండు కాస్త మెడ మీద వ్రేలాడేలా సరిచేసుకుని, సెంటు రాసుకుని గదిలో కొచ్చి లైటార్పి బెడ్‌లైట్ వేసి పక్కకు చూసింది. ఇందాక తల్లి రాసిన సవాశేరు కొబ్బరి నూనె మళ్ళీ మొహం మీదకు దిగితే ఆ జిడ్డు పవిట చెంగుతో తుడుస్తూండగా- సూర్యం లేచి ఆ అమ్మాయి చేతిని విస్సురుగా తోసేసి-

''ఎవడు వాడు'' అని కోపంగా అడిగాడు. ''మా వూరబ్బాయ్-''

''అంటే-'' అని యింకా చిరాగ్గా అడిగాడు.

''ముందా అబ్బాయినే నా కిద్దామనుకున్నారు.''

''వాడ్నే చేసుకోక పోయావా'' అన్నాడు అసహనంగా.

'''ముత్యాల ముగ్గులో ముళ్ళపూడి రమణ డైలాగు గుర్తుకు తెచ్చుకోండి''

''అదంతా అనవసరం. నాకు నీ వరసేం నచ్చలేదు.''

''మీ వరస నాకు నచ్చలేదు''

''అడ్డమైన వెధవల్తో మాట్లాడ్డం, నవ్వడం, హైగా పోజులు''

''వెధవలవకండి. మిమ్మల్లాంటూంటే పెళ్ళయిన వాళ్ళని అలా అనొద్దని మీ అమ్మ గారు మీ నాన్న గారికి వార్నింగిచ్చారు. మీకు నేనిస్తున్నాను''

''ఎగ్జిబిషన్‌లో నువ్వెంత దర్జీగా బిహేవ్ చేశావో నీకు తెల్సా''

''అతనేనండీ జయింట్ వీల్ ప్రొప్రయిటరు. బి.య్యే. ప్యాసయి ఉద్యోగం లేక తిరుగుతూంటే ఈ ఎగ్జిబిషన్లో యిది పెట్టి డబ్బు సంపాయిస్తున్నాడు.''

''మరి వాడ్ని నువ్వెందుకు చేసుకోలేదు''

''ఈ మొద్దు మొహాన్ని చేసుకోవాలని రాసుంది గనుక''

''నిజం చెప్పు. నన్నేడిపించడం నీకు హాబీలా వుందే''

''వాళ్ళ రుషులూ మా రుషులూ కలిశారు. వాళ్ళూ మేము సగోత్రీకులం. ఆ అబ్బాయి నా ఫ్రెండ్ సుజాతను ప్రేమించాడు. అందుకని ఈ సంబంధం చెడిపోయింది.''

''బతికాం... బ్రదరంటావనుకున్నా''

''మీకు బ్రదరే... మిమ్మల్నింటిదాకా మోసుకొచ్చాడుగా''

''మరీ నీకాడబ్బు- అంత డబ్బు అప్పటికప్పుడెవరిచ్చాడు''

''మొన్న మీ నాన్న గారికి ఫ్రెండ్సెవ్వరూ రాలేదు. డమ్మీగా కూర్చోమని నన్ను కూర్చోపెట్టి నాతో రమ్మీ ఆడారు. రెండొందలు గెల్చుకున్నా, అందులో వంద యిందాక యిచ్చారు. బాకీ బాకీయే...''

''స్కౌండ్రల్- మా నాన్న గారితో మాట్లాడ్డానికే నాకు దడపుడుతుంది. ఆయన్తో రమ్మీ ఆడతావా!''

''అందుకే పడుకోండి మాట్లాడక'' అని మళ్ళీ కొబ్బరి నూనె జిడ్డు తుడిచి జడలో ఒక్కటేసింది చుర్రుమనేలా చెంపమీద.

సూర్యం లేచి మంచం మీద కూర్చున్నాడు బుద్ధ విగ్రహంలా వులక్కుండా పలక్కుండా.

''ఏమిటాలోచనా'' అంది దిండు మీద తలవాల్చి మోకాల్తో పొడుస్తూ.

''మా నాన్న రమ్మీ ఆడుకుందుకు పార్టనర్‌ని తెచ్చుకున్నాడా లేక నాకో పెళ్ళాన్ని తెచ్చాడా''

''మిమ్మల్ని జయంట్ వీలెక్కించి మనిషిని చెయ్యడానికి మీకో సుబ్బుల్ని తెచ్చారు.'' అని మల్లె చెండు తీసి వీప్మీద చెళ్ళుమని కొట్టింది.

గడియారం సంతోషం పట్టలేక పన్నెండు దెబ్బలు కొట్టింది.

''మీకంటే గడియారవే నయం'' అనేలా చూసింది సుబ్బులు కళ్ళు మూతలు పడుతుండగా.

సూర్యం టార్జాన్‌లా విజృంభించాడు.